




రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్
ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నగర నియోజకవర్గం -117 పరిధిలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల నుంచి విలువైన సూచనలను ఆహ్వానిస్తున్నామని ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి వై.ఓ నందన్ తెలిపారు. కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలో నూతనంగా 10 పోలింగ్ బూతులను ఏర్పాటు చేయనున్నట్లు, భవనములు ఉపయోగం లో లేని కారణంగా మరో 4 పోలింగ్ బూతుల స్థానాన్ని మార్పు చేస్తున్నట్లు ఈ.ఆర్.ఓ ప్రకటించారు. కాంగ్రెస్ నుంచి సంజయ్ కుమార్, టిడిపి నుంచి మహేశ్, సిపిఎం నుంచి పెంచల నరసయ్య, జగదీష్, జనసేన పార్టీ నుంచి శ్రీకాంత్, 117-నెల్లూరు నగర అసెంబ్లీ నియోజకవర్గ ఏ.ఈ.ఆర్.ఓ షఫీ మాలిక్, నెల్లూరు ఎలక్షన్ సూపరింటెండెంట్ పద్మ ఉన్నారు.



మాట్లాడుతున్న కమిషనర్

చినబాబు.. కావలి 'టిడిపి'ని చక్కబెట్టేనా..!

కావలి నియోజకవర్గంలోని టిడిపిలో ఉన్న విభేదాలు చినబాబు లోకేష్‌కు తలనొప్పిగా మారాయి. ఈ వివాదాలు చక్కబెట్టడానికి ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు తెలుస్తోంది..నేడు మాలేపాటి కుటుంబాన్ని పరామర్శించనున్నారు.. ఆకుటుంబానికి పార్టీ తరపున భరోసా కల్పిస్తారని ఆపార్టీ చెబుతుంది... లోకేష్ పర్యటనకు స్థానిక ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి వస్తారా? రారా? అనే అనుమానాలు కలుగుతున్నాయి...ప్రస్తుత పరిస్థితుల్లో ఎంఎల్ఎ దగదర్తికి రాకుండా లోకేష్‌ను కావలిలో కలిసే వెళ్ళే తారని సమాచారం....గత నెల 30 వతేదీ జరిగిన సంఘటనతో కావలి నియోజకవర్గంలో టిడిపి పరిస్థితి గందరగోళంగా మారింది...ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి పార్టీలోని సీనియర్, జూనియర్‌లను కలుపుకుపోవడం లేదని ఇప్పటికే లోకేష్ అగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది....మరో వైపు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర సొంత నియోజవర్గం కావడంతో ఆయనకు ఈ పరిణామాలు కొంత అసహనం కలిగిస్తున్నాయి. నెల్లూరు జిల్లాలో కావలితోపాటు, ఉదయగిరి, కందుకూరు, నెల్లూరు సిటిలోనూ తెలుగు తముళ్లు సిగపట్లు పట్టుకుంటున్నారు..

- ◆నేడు లోకేష్ దగదర్తికి రాక
- ◆'కావ్య' హాజరు అనుమానమే
- ◆ నాలుగు చోట్ల ఇదే పరిస్థితి
- ◆'మాలేపాటి' కుటుంబానికి భరోసా

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి
కావలి తెలుగుదేశం పార్టీలో విభేదాలు ఇప్పట్లో చల్లబడేలా కనిపించడం లేదు. 2024 ఎన్నికల్లో ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి ఘన విజయం సాధించారు. ఇందుకు టిడిపితోపాటు ఆపార్టీ సీనియర్ నాయకులు బీద రవిచంద్ర,తోపాటు మాలేపాటి సుబ్బానాయుడు, ఆపార్టీ సీనియర్, జూనియర్ నాయకులు కృషి ఉంది. వైసిపి నుంచి టిడిపిలోకి వచ్చిన కావ్య కృష్ణారెడ్డి తన విజయం డబ్బుతోనే సాధ్యమైందని, ఎవరి వల్లా కాదంటూ అక్కడక్కడా మాట్లాడినట్లు ప్రచారం జరుగుతోంది. " నన్ను నా డబ్బే గెలిపించింది. ఎవరూ కాదు " అనే మాటలు అదిష్టానం దృష్టిలో ఉన్నట్లు తెలిసింది. ఇదే సమయంలో స్థానికంగా ఉండే కొందరి టిడిపి సీనియర్ నాయకులకు ఆయన సరైన గౌరవం ఇవ్వడం లేదనే విమర్శలు ఆయనపై ఉన్నాయి. ఈ నేపథ్యంలో సీనియర్ నాయకులు మాలేపాటి సుబ్బానాయుడు పట్ల ఎంఎల్ఎ వ్యవహరించిన తీరు, ఆయన మరణం, కుటుంబంలో తన సొదరుని కుమారుడు మృతి అంతా ఒక్కసారి జరగడంతో దగదర్తి టిడిపి నేతల్లో ఆగ్రహానికి కారణమైంది. మాలేపాటి కుటుంబంలో విషాదం జరిగినప్పుడు ఎంఎల్ఎ కావ్య వెళ్లి ఉంటే పరిస్థితి సర్దుబాటు అయ్యేదని, కావలిలోనే ఉండి కనీసం మాలేపాటి కుటుంబాన్ని పరామర్శించకపోవడంతో వివాదం మరింత ముదిరింది. కావలిలో మాలేపాటి ఫ్లెక్సీలు అధికారులకు చెప్పి తొలగించారనే ప్రచారం జరిగింది. ఎంఎల్ఎ , స్థానిక నేతలకు కొందరికి కొద్ది రోజులుగా వివాదం జరుగుతోంది. కావలి నియోజకవర్గంలో కీలకమైన నేత బీద రవిచంద్ర ఎన్నికల వరకు ఆక్కడ ప్రత్యేక దృష్టిపెట్టారు. అటు తరువాత ఆయనకు చంద్రబాబునాయుడు కీలకమైన బాధ్యతలు అప్పగించారు. రాయలసీమ పార్టీ ఇన్‌ఛార్జ్‌గా, ఎంఎల్‌సి, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎక్కువ సమయం బయట ఉండడం కూడా వివాదాలు ముదరడానికి కారణంగా చెప్పొచ్చు. మాలేపాటికి జరిగిన అన్యాయంతో రవిచంద్రే ఆయనకు రాష్ట్ర ఛైర్మన్ పదవి రాడానికి గట్టిగా కృషిచేశారని చెబుతున్నారు. కావలి నియోజకవర్గంలో చిన్నచిన్న వివాదాలు ఇప్పుడు పెద్దవి అయ్యాయి. 30వ తేదీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఇన్‌ఛార్జ్ మంత్రి ఫరూక్,తోపాటు ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి అక్కడకు వెళ్లగా పెద్ద రగడ జరిగిన విషయం తెలిసిందే.



నారా లోకేష్

నేడు లోకేష్ రాక...!

కావలి నియోజకవర్గంలో నెలకొన్న టిడిపి విభేదాల నేపథ్యంలో నేడు లోకేష్ పర్యటన ఆసక్తి రేపుతోంది. ఆయనతోపాటు ఇన్‌ఛార్జ్ మంత్రి ఫరూక్, జిల్లాలోని ఎంఎల్ఎలు, ముఖ్యనాయకులు హాజరు అవుతు న్నారు. 30 వతేదీ మంత్రి ఫరూక్ కారులో వెళ్లిన ఎంఎల్ఎ కావ్యను మాలేపాటి అభిమానులు అడ్డుకు న్నారు. ఇప్పుడు లోకేష్ కావ్య కృష్ణారెడ్డిని వెంటబెట్టుకు వస్తారా ? లేదా అనే అనుమనాలు కలుగుతున్నాయి. ఉదయం 7 గంటలకు విజయవాడలో బయలుదేరి 9 గంటలకు కావలి చేరుకుంటారు. లోకేష్‌కు కావ్య స్వాగతం పలుకుతారని తెలిసింది. లోకేష్ తనతోపాటు తీసుకెళితే దగదర్తికి వెళుతారు. లేదంటే కావలిలోనే నిలిచిపోతారని తెలుస్తోంది. ఎంఎల్ఎ కావ్య దగదర్తి వెళతారా లేదా అనే అనుమానాలు న్నాయి. కావలి పార్టీలో నెలకొన్న విభేదాలు చక్కబెట్టడానికి లోకేష్ చొరవ చూపుతున్నట్లు సమాచారం. ఇలాంటి సమయంలో కాకుండా మరో ప్రత్యేక సమావేశం ద్వార మాలేపాటి వర్గీయులు, కుటుంబం, కావ్య మధ్య సమన్వయం చేస్తారని తెలుస్తోంది. మాలేపాటి కుటుంబానికి పార్టీ , ప్రభుత్వం తరపున భరోసా కల్పించి లోకేష్ వెళతారని సమాచారం. జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాల్లో కావలి, ఉదయగిరి, నెల్లూరు సిటి, కందుకూరులోనూ ఇలాంటి పరిస్థితులున్నాయని సమాచారం. రానున్న రోజుల్లో ఇక్కడ విభేదాలు మరింత ముదరుతాయని తెలుస్తోంది., చినబాబు ఏం చేస్తారో చూడాలి.

ఎసిబి తనిఖీలు

నెల్లూరు :రాష్ట్ర వ్యాప్తంగా రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో అక్రమ రిజిస్ట్రేషన్లు జోరుగా సాగు తున్నాయన్న ఆకొనఅల నేపథ్యంలో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో రిజిస్ట్రేషన్ కార్యాలయాలపై బుధవారం అవినీతి నిరోదక శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహిం చారు. అ ఏసిబి ఉన్నతా ధికారుల ఆదేశాల మేరకు నగరంలోని స్థానిక స్టోన్‌హౌస్ పేట ప్రాంతంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పరిశీలించారు. తాళాలు వేసి మరీ పలు రికార్డులను పరిశీలించారు.ఈ నేపథ్యంలో ఆ ప్రాంతంలో ఉండే స్టాంప్ రైటర్లు, దళారీలు అక్కడి నుంచి వెళ్లిపోయారు .తనిఖీ లలో పది మంది అధికారులు పాల్గొ న్నారు. ఎసిబి డిఎస్‌పి రామకృష్ణుడు పాల్గొన్నారు.

తాగునీటికి విద్యార్థుల అవస్థలు

ప్రజాశక్తి -గుడ్లూరు :గుడ్లూరులోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు పాఠశాలలో తాగునీరు లేకపోవడంతో ఇబ్బందులు పడుతు న్నారు. గత నెల రోజులుగా వందలాది మంది విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. దాహం తీర్చుకునేం దుకు కొందరు విద్యార్థులు పరుగులు తీసి స్థానిక కెనరా బ్యాంకులో ఉన్న నీటి బబ్బుల వద్ద తాగుతున్నారు. సుమారు 550 మంది విద్యార్థులు ఉన్న ఆ ప్రభుత్వ పాఠశాలలో మంచినీటి వసతి కల్పించకపోవడంపై పలువురు పెదవి విరుస్తున్నారు. అధికారులు స్పందించి తాగునీరు అందు బాటులోకి తీసుకురావాలని స్థానిక ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

వసతి గృహాల నిర్వహణపై సమీక్ష

ప్రజాశక్తి-నెల్లూరు :జిల్లాలో చిన్నారుల సంరక్షణ వసతి గహాలను నిబద్ధతతో నిర్వాహించాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల నిర్వాహకులకు సూచించారు. బుధవారం ఉదయం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లాలోని 30 చైల్డ్ కేర్ హోమ్స్ కు రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జువెనైల్ జస్టిస్ చట్టం 2015 ప్రకారం ప్రతి చైల్డ్ కేర్ హోమ్ ను అన్ని అవసరమైన వసతులతో పిల్లల భద్రత, ఆరోగ్యం, విద్య, ఆహారం, మానసిక అభివద్ధి తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని నిబద్ధతతో నిర్వహించాలని సూచించారు. పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ నిబంధనల మేరకు వారి భవిష్యత్తుకు భరోసాగా నిలవాలని ఈ సందర్భంగా చైల్డ్ కేర్ హోమ్ నిర్వాహకులకు కలెక్టర్ సూచించారు. అనంతరం "దత్తత మాసం" కార్యక్రమంలో భాగంగా దత్తతపై అవగాహన కల్పించే పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ శిశు సంక్షేమ సాధికారత అధికారి హేనాసుజున్, జిల్లా ప్రొబేషన్ అధికారి ఫరూక్ బాషా గారు,జిల్లా బాలల సంరక్షణ అధికారి సురేష్, సుమలత, సమత, మిషన్ వాత్సల్య సిబ్బంది, చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్ల ప్రతినిధులు పాల్గొన్నారు.



వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్

మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలి : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి-నెల్లూరు :సమాజంలో రోజు రోజుకు పెరుగుతున్న మాదకద్రవ్యాల వినియోగం అరికట్టేందుకు డివైఎఫ్ఐ రూరల్ కమిటీ ఉద్యమాలు నిర్వహించాలని రూరల్ కార్యదర్శి గోను చైతన్య పిలుపు నిచ్చారు. డివైఎఫ్ఐ 46వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకోని బుధవారం బుజబుజ నెల్లూరు, డైకాస్‌రోడ్డు ప్రాంతాలల్లో డివైఎఫ్ఐ జెండాల ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికీ విద్య, అందరికీ ఉపాధి నినాదంతో దేశంలో యువతి యువకుల అభ్యున్నతి కోసం, ఐక్యత కోసం కషి చేస్తూ యువతలో దేశభక్తి భావాలు పెంచుతూ దేశ అభివృద్ధిలో యువతను భాగస్వామ్యం చేయాలని 1980లో డివైఎఫ్ఐ ఆవిర్భవించిందన్నారు. నాటి నుంచి నేటి వరకు యువతరం ఎదుర్కొంటున్న సమస్యలపై అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. బుజబుజి నెల్లూరు ,డై క్రాస్ రోడ్ నందు డివైఎఫ్ఐ జెండాను డివైఎఫ్ఐ రూరల్ కార్యదర్శి గోను చైతన్య, డివైఎఫ్ఐ రూరల్ కమిటీ సభ్యులు ఎస్.కె ఇక్బాల్ , డి సుబ్రహ్మణ్యంలు ఆవిష్కరించారు. మాజీ డివైఎఫ్ఐ నాయకులు కొండా ప్రసాద్ మాట్లాడుతూ డ్రగ్స్ రహితం సమాజం కోసం ప్రతి ఒక్కరూ కషి చేయాలని కోరారు. 31 వ డివిజన్ సిపిఎం శాఖ కార్యదర్శి ఎస్‌కె ఖలీల్, ఖాదర, అన్వర మహేష్ సందాని 25 వ డివిజన్ సిపిఎం శాఖ కార్యదర్శి కష్ణమూర్తి మోహన్ ఎస్ వెంకయ్య ,తిరుపాలు ,శ్రీధర్ అంకబాబు ,బాలు, కుమార్ ,బషీర్ , తదితరులు పాల్గొన్నారు



మాట్లాడుతున్న డివైఎఫ్ఐ నాయకులు

అధ్వానంగా గొల్లపాలెం రోడ్డు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :మూడు దశాబ్దాల నుంచి ఆర్ అండ్ బి రోడ్డు మరమ్మతులకు నోచుకోలేదు. దీంతో ప్రయాణం ఇబ్బందిగా మారింది. అధికారులు, పాలకుల నిర్లక్ష్యంగా వ్య వహరి స్తుండడంతో ఆ రోడ్డులో ప్రయాణం దయనీ యంగా ఉంది. మండలంలోని మండపం పంచాయతీ చంద్రశే ఖర్ పురం నుంచి అనంతపురం వెళ్లే ఆర్ అండ్ బి శాఖకు సంబంధించిన రోడ్డు అద్వాన్నంగా మారింది. గత 30 ఏళ్ల నుంచి ఈ రోడ్డు బాగోగుల గురించి అటు పాల కులు గానీ, ఇటు అధికారులు గానీ పట్టించుకోలేదు. ఈ నేపథ్యం లో రాజకీయాలకు అతీతంగా యు ద్ధప్రాతిపదికన తారు రోడ్డు నిర్మాణం చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



అధ్వానంగా ఉన్న రోడ్డు

వెంకన్నపాలెంలో 'కాకాణి పర్యటన

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :సిఎం చంద్రబాబుకు మాయ చేయడం, మాట తప్పడం తప్ప, తాను ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉండే గుణం లేదని మాజీ మంత్రి డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి విమర్శించారు. బుధవారం ఆయన తోటపల్లి గూడూ రు మండలం వెంకన్నపాళెం గ్రామంలో పర్యటించారు. సర్వేపల్లి నియోజ కవర్గంలో సోమిరెడ్డి, సోమిరెడ్డి కొడుకు ప్రజల సొత్తు దోచుకోవడం తప్ప, మరో పని చేయడం లేదని గోవర్ధన్ రెడ్డి దుయ్య బట్టారు. ఇటీవల మతి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త వెంకటశేషయ్య తల్లి కుటుంబ సభ్యులను కాకాణి పరామర్శించారు. వైసిపి రాష్ట్ర నేతలు చిల్లకూరు సుధీర్ రెడ్డి, వైసీపీ కన్వీనర్ ఉప్పల శం కరయ్య గౌడ్, కావల్ రెడ్డి రంగారెడ్డి, మన్నెం సుబ్రహ్మ ణ్యం గౌడ్, శేషు ఉన్నారు.

ఆకట్టుకున్న 'ప్రకాశం' విద్యార్థులు

ప్రజాశక్తి - కందుకూరు :నవంబర్ 4న కడపలోని కేఎస్ఆర్ఎమ్ ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహించిన ఇన్నోవేషన్-2025 కాంపిటీషన్ సాంకేతిక ఆవిష్కరణలకు వేదికగా నిలిచింది. వివిధ ప్రాంతాల నుంచి అనేక కాలేజీల విద్యార్థులు తమ ప్రతిభను ఆవిష్కరించిన ఈ పోటీలలో కందుకూరు ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు ప్రత్యేక గుర్తింపు సాధించారు .సి.ఎస్.ఈ-ఏఐ విభాగానికి చెందిన మూడో సంవత్సరం రూపొందించిన "మల్టీపర్పస్ బ్యాటరీ ఆపరేటెడ్ వెహికిల్ కమ్ ఇంటర్‌కల్టివేటర్" ప్రాజెక్ట్ సాంకేతికతకు కొత్త నిర్వచనం ఇచ్చింది. వ్యవసాయ అవసరాలకు తోడ్పడే విధంగా రూపొందిన ఈ ప్రాజెక్ట్ అందరి ప్రశంసలు అందుకుంది. ప్రాజెక్టుకు మార్గదర్శిగా డీన్ డాక్టర్ ముప్పా లక్ష్మణరావు వ్యవహరించారు. ప్రాజెక్ట్‌ను పరిశీలించి మెచ్చిన కేఎస్ఆర్ఎమ్ ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ విద్యార్థులకు అభినందన పత్రాలు అందజేశారు.ఈ నేపథ్యంలో ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీలో జరిగిన అభినందన కార్యక్రమంలో కరస్పాండెంట్ విజయ్ శ్రీనివాస్ విద్యార్థులు లక్ష్మణరావును అభినందించారు.వైస్ ప్రిన్సిపాల్ వి. హరి బాబు పాల్గొన్నారు.



బస్సు సర్వీసు ప్రారంభం

ప్రజాశక్తి -కందుకూరు :ప్రజల అభిప్రాయాలకు తగ్గట్లుగా పరిపాలించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం అని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. కందుకూరు -శింగరాయకొండ రాత్రిపూట బస్సు సర్వీసు(షటిల్(ను బుధవారం స్థానిక ఆర్‌టిసి డిపోలో బుధవారం ప్రారంభించారు. ఈ సర్వీస్ ను ఆర్టీసీ అధికారులతో కలిసి ఎంఎల్ఎ ఇంటూరి జెండా లాంఛనంగా ప్రారంభించారు.ప్రజల సౌకర్యార్థం ఈ సర్వీసును తిరిగి ప్రారంభిం చడం సంతో షంగా ఉందన్నారు. ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాసులు, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు ఉప్పుటూరి శ్రీనివాసరావు, చదలవాడ కొండయ్య ఉన్నారు.




సచివాలయంలో తనిఖీ

ప్రజాశక్తి - సైదాపురం :మండలంలోని పోతేగుంట, చాగణం, రాజుపాలెం, సచివాల యాల్లో బుధవారం ఎంపిడిఓ రామ్మోహన్ రెడ్డి తనిఖీ చేశారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న మ్యాండేటరీ బయోమెట్రిక్ అప్డేషన్ సిటిజెన్ ఈ కేవైసీ, కౌశలం,వాహన ఆధార్ సీడింగ్ వంటి వివిధ రకముల సర్వేల ప్రోగ్రెస్ గురించి అడిగి తెలుసుకునాను. సిబ్బంది అందరూ సకాలం లో బయోమెట్రిక్ అటెం డెన్స్ వేయాలని సూచించారు. డిప్యూటీ ఎంపిడిఓ వెంకటరమణ, ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-నెల్లూరు : స్థానిక 26 వ డివిజన్ డ్రైవర్స్ కాలనీలోనే బిట్ వన్ బిట్ టు లో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆ ప్రాంత సిపిఎం శాఖ ఆధ్వర్యంలో స్థానికులు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. సిపిఎంరూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్ సమస్యలను వివరించారు. సిపిఎం నాయకులు కె పెంచల నరసయ్య, పీ నరసింహారెడ్డి, కె.వి శివాజీ, సుబ్రహ్మణ్యం, ఇర్ఫాన్, పర్వీన్, వెంకటేశ్వర్లు ఉన్నారు.



అధికారులకు షోకాజ్ నోటీసులు

నెల్లూరు కార్పొరేషన్ :రీ సర్వే ద్వారా పన్నులు విధించడంలో అలసత్వం వహించిన కారణంగా సంబంధిత వార్డు సచివాలయ అడ్మిన్ కార్యదర్శి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రెవెన్యూ అధికారులకు నగర కమిషనర్ నందన్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. 17/1 సచివాలయం పరిధిలోని చిల్డ్రన్స్ పార్క్ ప్రాంతం ఆర్కే నగర్, పినాకిని అవెన్యూ ప్రాంతాలలో కమిషనర్ పర్యటించారు. ఆర్కే నగర్, చిల్డ్రన్స్ పార్క్ రోడ్డు ప్రాంతాలలోని అపార్ట్మెంట్లలో ఉన్న అక్రమ తాగునీటి కుళాయి కనెక్షన్లను గుర్తించారు. పరిశీలించి చర్యలు తసుకోవాలని అధికారులకు సూచించారు.

స్త్రీ శక్తి పథకం వర్తింపజేయాలి

ఉలవపాడు :స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు కల్పించిన ఉచిత బస్సు ప్రయాణం కేవలం 74 శాతం సర్వీసులకు మాత్రమే పరిమితం చేయడం వల్ల ప్రయాణికుల రద్దీ పెరిగి ప్రయాణం ఇబ్బంఇ మారిందని 139 బిసి కులాల జె. ఎ.సి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు తెలిపారు. 74 శాతం సర్వీసు లకు మాత్రమే అవ కాశం ఇవ్వడంతో సామర్థ్యానికి మించి ప్రయాణికులు ఎక్కాల్సి వస్తుందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో తొక్కిసలాట జరిగే అవకాశముందన్నారు.ఈ నేపథ్యంలో అన్నీ సర్వీసులకు స్త్రీ శక్తి పథకం వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.

ఆర్యవైశ్య మహాసభ నూతన కమిటీలు

కందుకూరు : ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ప్రకాశం జిల్లా వారి ఆధ్వర్యంలో బుధవారం కందుకూరు డివిజనల్ అధ్యక్షులుగా చీదెళ్ళ వేణుగోపాలరావు, కందుకూరు మండలం అధ్యక్షులుగా తటవర్తి శివన్నారాయణ, ప్రధాన కార్యదర్శిగా గాదం శెట్టి మణికుమార్, కోశాధికారిగా మోదడుగు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా పాలూరి వెంకట ప్రసాద్, అదనపు ప్రధాన కార్యదర్శిగా ముక్కాల మయూర్ నాథ్ గార్లను నియమించారు రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తూరి వెంకట సుధాకర్ రావు, తటవర్తి బీబీ జానమ్మ, ప్రకాశం జిల్లా కోశాధికారి డాక్టర్ రవ్వా శ్రీనివాసులు పాల్గొన్నారు.

అన్నదానం మిన్న

ప్రజాశక్తి -కందుకూరు :కందుకూరు పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో స్వామి మాలధార భక్తులకు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు గారు పాల్గొన్నారు. ఎంఎల్ఎ మాట్లాడుతూ అయ్యప్ప స్వామి సేవా సమితి సభ్యులు దాతల సహకారం తో భక్తులకు అన్నదానం చేయడం ప్రశంసనీయమన్నారు.

మార్షల్ ఆర్ట్స్‌లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - ఉలవపాడు : జాతీయ స్థాయి ఆస్మా కప్ కరాటే, కున్‌పు పోటీలలో మండ లంలోని కరేడు గుడ్ న్యూస్ స్కూల్ విద్యార్థుల ఉన్నత ప్రతిభ కనబరిచి పలు బహుమతులు గెలుచుకున్నారని పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ ఫ్రన్సిస్, ప్రిన్సిపాల్ సిస్టర్ అనిత తెలిపారు.ఈ పోటీలలో బాలికల విభాగంలో ఎస్‌కె జారాఫ్య మొదటి స్థానం, ద్వితీయ స్థానంలో పి వెంకట వరుణ్ తేజ్,శ్యామ్, జోన ధనరాజ్, వీక్షిత, వీహన్, తతీయ స్థానంలో ధన్విస్ మణికంఠ గెలుపొందారు.త ఈ సంద ర్భంగా జరిగిన కార్యక్రమంలో పాఠశాలకు ఫాదర్ మాట్లాడుతూ నా పాఠశాల విద్యార్థులు క్రమశిక్షణ ,చదువులు, ఆట పోటీల్లో రాణించినందుకు గర్వంగా ఉందన్నారు. పోటీలలో గెలు పొందిన విద్యార్థులకు ఫాదర్, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యా యులు, తల్లి దండ్రులు అభినందించారు. శిక్షణ ఇచ్చిన మాస్టర్ సాయి వేణును అభినందించారు.



బిర్సా ముండా గొప్ప పోరాట యోధుడు

ప్రజాశక్తి - నెల్లూరు సంక్షేమం :గిరిజనుల హక్కుల కోసం పోరాటం చేసిన గొప్ప యోధుడు బిర్సా ముండా అని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి బి మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. బిర్సా ముండా 150వ జయంతిని పురస్కరించుకొని 5వ జనజాతీయ గౌరవ దివస్ కార్యక్రమాన్ని బుధవారం నెల్లూరులోని ఐటిడిఎ (యానా దుల) కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి బి.మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ గిరిజన మంత్రిత్వ వ్యవహారాల శాఖ, ట్రైబల్ కల్చర్ అండ్ ట్రైనింగ్ మిషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమమునకు హాజరైన వైద్యులను గిరిజనులు ఎక్కువగా ఎదుర్కొంటున్న పాము కాటు, ఉబ్బసం, పక్షవాతం తదితరాలకు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.



సాంకేతిక పరిజ్ఞానం పెరగాలి

ప్రజాశక్తి -కందుకూరు :విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానం పట్ల నైపుణ్యం పెంపొంది ంచుకోవాలని జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ప్రధానో పాధ్యాయులుఎ ం నరసింహ మూర్తి, ఇన్‌ఛార్జి ప్రధానోపాద్యాయు ఎం రమణయ్య, స్టాఫ్ సెక్రటరీ సిచే. వెంకటేశ్వర్లు మరియు రాంబాబు, బాలా సరస్వతి తదితరులు పేర్కొన్నారు. బుధ వారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలో విద్యార్థులు ఎలక్ట్రానిక్స్ కోర్సు మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కోర్సు లా స్కిల్ కాంపిటీషన్ తదితర అంశాలపై నమూనా ప్రదర్శనలు ఎంతో ఆకట్టు కున్నాయి. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమాన్ని విజయ వంతం చేసి ప్రతా పరెడ్డి పి.ప్రసాదరావులను ప్రధానోపా ధ్యాయులు, నరసింహమూర్తి అభినందించారు.

'ఐఎంఎ' జిల్లా కమిటీకి అభినందనలు

ప్రజాశక్తి-నెల్లూరు :కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం, నూతనంగా ఎన్నికైన నెల్లూరు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఎ) జిల్లా అధ్యక్షులుగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ షేక్ మస్తాన్ భాషా, కార్యదర్శిగా డాక్టర్ రామ్మోహన్ లను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

వ్యాపారుల మధ్య చిచ్చుపెట్టొద్దు..!

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :ఆయిల్ వ్యాపారులు, స్థానిక ట్యాంకర్లు సమన్వయంతో ఉన్నామని, కొందరు వ్యక్తులు ఏది పడితే అది మాట్లాడి వివాదాలు పెడుతున్నారని స్టేట్ ఎడిబుల్ ఆయిల్ ట్యాంకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సన్నపురెడ్డి పెంచలరెడ్డి అన్నారు. బుధవారం తన కార్యాల యంలో ఆయన మీడి యాతో మాట్లాడారు. తమకు, లోకల్ ట్యాంకర్ అసోసియేషన్ మధ్య మంచి సంబందాలు న్నాయని, వ్యాపారాలు చేస్తున్నామన్నారు. . ఈ వ్యాపారంలో కొందరు వ్యక్తులు జోక్యం చేసుకొని 1994లో విశాఖపట్నం పోర్టు ఏర్పాటు తరువాత పామాయిల్ సొంత ట్యాంకర్లలో వ్యాపారం మొదలు పెట్టామ న్నారు. ఒక వ్యక్తి కావాలనే విష ప్రచారం చేస్తున్నారని, దీనిని బయటపెట్టడానికి పోలీసు అదికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. తప్పుడు ప్రచారం చేసే వ్యక్తిని వదిలే ప్రశ్నేలేదన్నారు.



మాట్లాడుతున్న పెంచలరెడ్డి

మొక్కలు నాటాలి

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్ :నగరంలోని చిల్డ్రన్స్ పార్క్ రోడ్ , ముత్తుకూరు రోడ్డు డివైడర్లను ఆకర్షణీయంగా రూపొందించేందుకు నగరపాలక సంస్థ సిబ్బంది రకాలైన మొక్కలను అరుదైన జాతులను డివైడర్లలో నాటుతున్నారు. మాల్ఫిజియన్ జాతి మొక్కలను ఆరు అడుగుల ఎత్తులో కోన్స్ రూపంలో ఉన్న మొక్కలను తెప్పించి డివైడర్లలో ప్రస్తుతం ఉన్న చెట్ల మధ్యలో నాటుతున్నారు.

పంట కాలువలకు పూడిక తీయాలి

ప్రజాశక్తి-కోవూరు

పంట కాలువలకు పూడికతీత పనులు వెంటనే ప్రారంభించాలని రైతులు ఎంపిడిఒకు వినతి పత్రం సమర్పించారు. ఇప్పటికే రైతులు నారుమళ్లను సిద్ధం చేసుకుని, మరో పదిరోజుల్లో దుక్కి దున్నుటకు సన్నద్ధమవుతున్నారు. ఇటీవల తుపాను వర్షాల కారణంగా పంటకాలువలు పూడిపోయి, సాగునీటి పారుదల తీవ్రంగా అంతరాయం కలిగిస్తున్నట్లు రైతులు వెల్లడించారు. పూడికతీత, గడ్డి కోత వంటి పనులను ఉపాధి హామీ పథకం ద్వారా తక్షణమే ప్రారంభించాలని, ఇలా చేస్తే మాత్రమే సాగు నీరు సకాలంలో అంది పంటలు దెబ్బతినకుండా ఉంటాయని పేర్కొన్నారు. అధికారులు వెంటనే స్పందించి పనులు ప్రారంభించాలని రైతులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గండవరపు శేషయ్య, వవ్వేటి మల్లికార్జున్ రెడ్డి, బట్టపెద్ద అబ్బాయి, విజయకుమార్, సురేష్, సుబ్బారావు, కలికి శ్రీధర్‌రెడ్డి, గోవర్ధన్, హరి, చాన్‌బాషా పాల్గొన్నారు.





రోడ్డుకు మరమ్మతులు

ప్రజాశక్తి-కలిగిరి

ఇటీవల వర్షాలకారంగా కలిగిరి రోడ్డు వద్ద కేజీవీబీ పాఠశాల సమయంలో రహదారి దెబ్బతినడంతో వాహనాలకు ప్రమాద పరిస్థితి ఏర్పడింది. ఈ పరిస్థితిని గమనించిన ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్ కలిగిరి ఎన్‌సిపి విద్యార్థులు ప్రజాసేవ భావంతో ముందుకు వచ్చి రహదారిని మరమ్మత్తులు చేశారు. విద్యార్థులు గుంతలను మట్టితో నింపి వర్షపు నీరు నిల్వ ఉండకుండా శ్రమించి రాకపోకలకు అనుకూలంగా మార్చారు. ఈ సేవ కార్యక్రమాన్ని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు ఏ శ్రీను మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో పాటు సమాజం పట్ల బాధ్యతను చాటారు. వారి సేవ దృక్పథం ఇతర విద్యార్థులకు ఆదర్శం అని అభినందించారు ఉపాధ్యాయులు కూడా విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆటో యూనియన్ నాయకులు

ధర్నాను విజయవంతం చేయండి

ప్రజాశక్తి-ముత్తుకూరు

మండలంలోని కప్పల దొరువు ప్రాంతాన ఏ టి ఎస్ సెంటర్ వద్ద ఈనెల 7వ తేదీన జరగనున్న 24 గంటల నిరసన కార్యక్రమాన్ని జిల్లాలోని ఆటో, లారీ డ్రైవర్లు అందరూ విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షుడు కోలగట్ల సురేష్ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రం శ్రామిక భవనంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అక్రమాలకు పాల్పడుతున్న ఈ సెంటర్ ను తక్షణమే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి గడ్డం అంకయ్య, ముత్తుకూరు మండల ఆటో యూనియన్ ప్రెసిడెంట్ జంపాని విజయ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ బోయిన శ్రీనివాసులు, కోశాధికారి బెల్లంకొండ సురేష్, సభ్యులు నెల్లూరు రామయ్య ,ప్రసాద్ రెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


బహుమతులు అందజేస్తున్న దృశ్యం

చెకుముకి టాలెంట్ టెస్ట్

ప్రజాశక్తి-వింజమూరు

స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జెవివి ఆధ్వర్యంలో విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ టాలెంట్ టెస్ట్‌లో మండలంలోని ఆరు హై స్కూల్స్ పాఠశాల స్థాయి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో గెలిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు రమేష్, మధుసూదన్ రెడ్డి, హైస్కూల్ ప్రధానో పాధ్యాయులు మాలకొండయ్య, జన విజ్ఞాన వేదిక బాధ్యులు కామాక్షయ్య, కృష్ణారెడ్డి, యుటిఎఫ్ నాయకులు చెంచల బాబు, వెంకటేశ్వర్ రెడ్డి, వీరాంజనేయులు, జగన్, బ్రహ్మం, ప్రసాద్, రవి, మీరావలి పాల్గొన్నారు.

దువ్వూరులో పేలుడు శబ్దం

ప్రజాశక్తి-సంగం: మండలం లోని దువ్వూరు గ్రామం వినాయక గుడి సమీపంలో బుధవారం పెద్ద శబ్దం చోటు చేసుకుంది. ఉదయం 10:45 గంటల సమయంలో పులివర్తి వెంకటసుబ్బయ్య, కమల దంపతుల ఇంట్లో ఎవరు లేని సమయంలో అకస్మాత్తుగా భారీ పేలుడు సంభవించడంతో గ్రామం మొత్తం ఉలిక్కిపడింది. క్షణాల్లో ఆ ఇంటి పైకప్పు గోడలు చెల్లాచెదురయ్యాయి. పేలుడు శబ్దం వినగానే స్థానికులు పరుగెత్తి వచ్చి వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. స్పందించిన ఫైర్ సిబ్బంది కొన్ని నిమిషాల్లో సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. ప్రాథమిక సమాచారం ప్రకారం గ్యాస్ పైప్ లీక్ కారణంగా ఈ భారీ పేలుడు సంభవించినట్లు ఫైర్ సిబ్బంది తెలిపారు. అదృష్టవశాత్తు ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రాణనష్టం తప్పింది. వెంకటసుబ్బయ్య బతుకుదెరువు కోసం బ్లూ డార్ట్ డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. పేలుడు ప్రభావంతో ఇల్లు పూర్తిగా దెబ్బతినడంతో పాటు, ఇంట్లో ఉన్న సామాన్లు కూడా నాశనమయ్యాయి. మొత్తం రూ.18 లక్షల మేర నష్టం జరిగినట్లు అంచనా. గ్రామస్తులు ఈ ప్రమాదం చూసి దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణ సహాయం అందించాలని కోరుతున్నారు.



ముస్లిం మైనార్టీ నాయకుడిగా మీరా మొహిద్దీన్

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు పట్టణ వైసిపి ముస్లిం మైనార్టీ అధ్యక్షులుగా నియమించబడిన ఎన్నారై మీరా మొహిద్దిన్ నియామకంపై హర్షం వ్యక్తం చేశారు. ఆ పార్టీ శ్రేణులు వారి అభిమానులు పట్టణంలోని బిఎస్సార్ సెంటర్ లో సంబరాలు నిర్వహించారు. ఆత్మకూరు పట్టణ వైఎస్ఆర్సిపి మైనార్టీ అధ్యక్షులుగా తనను నియమించినందుకు మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డికి జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్యకు, పార్టీ పట్టణ అధ్యక్షులు నాగులపాటి ప్రతాప్ రెడ్డి కి పార్టీలోని ఇతర నాయకులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ అవకాశాన్ని వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయం కోసం పూర్తిస్థాయిలో కృషి చేస్తానని నూతనంగా మైనార్టీ నాయకులుగా ఎన్నికైన ఎన్నారై మీరా మొహిద్దిన్ తెలిపారు. బిఎస్ఆర్ సెంటర్ లో భారీగా బాణాసంచా కాల్చి భారీ కేక్ కట్ చేసి స్వీట్లు కేకులు ఒకరినొకరు తినిపించుకొని సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ వైఎస్ఆర్సిపి అధ్యక్షులు నాగులపాటి ప్రతాపరెడ్డి, పార్టీ నాయకులు, కొండ వెంకటేశ్వర్లు, పులిమి రమేష్ రెడ్డి, వెంగల్ రెడ్డి, మస్తాన్ వలి, సురేష్, యస్దాని, సుబ్బారెడ్డి , షారుక్, రహీం, కరిముద్దీన్, షైబి,సర్దార్, జనార్ధన్ రెడ్డి, తారిఖ్ పాల్గొన్నారు.

భూసమస్యలపై ముగిసిన ధర్నా

ప్రజాశక్తి-మర్రిపాడు

ఏపీ రైతుసంఘం ఆధ్వర్యంలో రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం నవంబర్ 3 నుంచి 5వ తేదీ వరకు తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. బుధవారంతో ధర్నా కార్యక్రమాలు ముగిశాయి. ఈసందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య మాట్లాడుతూ రెవెన్యూ సమస్యలు ప్రతి గ్రామంలో ఎక్కువగా ఉన్నాయన్నారు. వీటి వల్ల గ్రామాల్లో సమస్యలు ఉత్పన్నమై మనస్పర్ధలతో కొట్లాటలు జరుగుతున్నాయని తెలిపారు. భూ సమస్యలపై గతంలో అన్నదమ్ముల మధ్య గలాటలు చెలరేగి ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. 22 ఏ నిషేధిత జాబితాలో నుంచి అర్హత కలిగిన భూములను పరిశీలించాలన్నారు. నిషేధిత జాబితా నుంచి తొలగించాలని, సిజెఎఫ్ఎస్ భూములను రద్దుచేసి సభ్యులకు వ్యక్తిగతంగా భూములను పట్టాలు రూపంలో అందజేస్తామని ప్రకటించి ఇవ్వలేదని వాటిని అందజేయాలన్నారు. రైతులకు ఉన్న పట్టా భూములకు నోషనల్ ఖాతా నమోదు చేశారన్నారు. వాటిని తొలగించి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. సుదీర్ఘకాలం అసైన్మెంట్ డీకేటీ పట్టాలు పొందిన రైతులకు శాశ్వత పట్టాలు మంజూరు చేయడమని ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నప్పటికీ ఇప్పటివరకు అమలు చేయడం లేదన్నారు. ఒక రైతు పేరున ఉన్న భూములను మరొకరి పేరు మీద నమోదు చేసి ఉన్నారని వాటిని సరిచేసి విచారించాలన్నారు. గత 30 సంవత్సరాలు నుంచి ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటూ అనుభవిస్తున్న పేద మధ్యతరగతి రైతాంగానికి పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. 6వ విడత భూపంపిణీ లో పట్టాలిచ్చారు. కంప్యూటర్ లో నమోదు చేయకుండా అడిగితే సంబంధిత రికార్డులు లేవన్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి లక్కు కృష్ణ ప్రసాద్, మండలం రైతు సంఘం కార్యదర్శి సుధాకర్, సిపిఎం కార్యదర్శి రంతుల్లా, రైతులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య

అధిక లోడుతో వెళ్లే వాహనాలను నియంత్రించాలి

బూడిద గుంట ప్రాంతంలో సిపిఎం నాయకుల సందర్శన

ప్రజాశక్తి-ముత్తుకూరు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రంగ విద్యుత్ సంస్థ ఏపీ జెన్కో థర్మల్ విద్యుత్ కేంద్రం బూడిదగుంట ప్రాంతాన్ని బుధవారం ముత్తుకూరు మండల సిపిఎం నాయకుల బృందం సందర్శించింది. ఈ సందర్భంగా అనేక వాస్తవ విషయాలను నాయకులు గుర్తించారు . పారిశ్రామిక ప్రాంతంలోని నేలటూరు, పైనాపురం బూడిద గుంటల నుంచి ప్రతిరోజూ 200 టిప్పర్లు ,బల్కర్లు ద్వారా రవాణా చేస్తున్నారని సిపిఎం నాయకులు తెలుసుకున్నారు. అనంతరం ఈ సమస్య గురించి మండల కార్యదర్శి గడ్డం అంకయ్య మాట్లాడారు. నిబంధనలను అతిక్రమించి అధికలోడుతో జాగ్రత్త చర్యలు చేపట్టకుండా రాత్రి పగలు తేడా లేకుండా నిర్లక్ష్యంగా బూడిద తీసుకు వెళుతున్నారని ఆరోపించారు. దీని మూలంగా రోడ్ల వెంబడి ఉన్నటువంటి గ్రామాలు కాలుష్యంతో నిండిపోతున్నా యన్నారు. బూడిద కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా వాహనదారులు ప్రయాణం చేయలేక నరకం అనుభవిస్తున్నారన్నారు. గతంలో అనేక ప్రమాదాలు జరిగి ఉన్నట్లు గుర్తు చేశారు. బూడిద రవాణా అంశాన్ని ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని ఆరోపించారు. థర్మల్ కేంద్రాల యజమాన్యం ఇప్పటికైనా స్పందించి బూడిద రవాణా ప్రక్రియను నిబంధనల ప్రకారం చేయాలని డిమాండ్ చేశారు. బూడిద వాహనాలకు పైభాగాన పట్టలు కట్టించి దుమ్ము పైకి లేకుండా వెళ్లేలా చూడాలని ఏపీ జెన్కో అధికారులను కోరారు. యాష్ పాండ్ వద్ద నుంచి నెల్లూరు ముత్తుకూరు రోడ్డు మార్గంలో రోడ్డుపై ట్యాంకర్ల ద్వారా నీటిని చల్లించి దుమ్ము గాల్లోకి లేకుండా చూడాలన్నారు. అధిక లోడుతో వెళ్లే వాహనాలను నియంత్రించాలని అదే విధంగా పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. భూ నిర్వాసితులైన నేలటూరు, పైనంపురం, ముసునూరు వారి పాలెం గ్రామాలకు సంబంధించిన కార్మికులు ప్రాజెక్టులో పని చేస్తున్న నేపథ్యంలో ఉద్యోగ భద్రత కల్పించి పర్మినెంట్ చేయాలని కోరారు. స్థానిక నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశా కల్పించాలన్నారు. కార్యక్రవ ంలో సిపిఎం ముత్తుకూరు మండల కమిటీ సభ్యులు నక్క రాధయ్య, పట్టపు జయరామయ్య ,కల్లూరి నాగరాజు, షేక్ మస్తాన్ షా, చేవూరు మల్లికార్జున, సభ్యులు పఠాన్ చాన్ బాషా, పాకం సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

పలుచోట్ల కార్తికపౌర్ణమి వేడుకలు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట: కార్తీక పౌర్ణమి సందర్భంగా నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట మండలం మైపాడు సముద్ర తీరంలో వెలసియున్న శ్రీ భ్రమరాంభ సమేత మల్లికార్జున స్వామి వారి దేవస్థానం భక్తులతో కిటకిట లాడింది. జిల్లా నలుములల నుండి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి సముద్ర స్నానాలు ఆచరించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ప్రజాశక్తి-ముత్తుకూరు : కృష్ణపట్నం శివాలయంలో జరిగిన పౌర్ణమి వేడుకల్లో బుధవారం సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఆలయ అర్చకులు గూడలి వెంకట నగేష్ బాబు శర్మ పూర్ణకుంభంతో ఎమ్మెల్యే కి స్వాగతం పలికి వేదమంత్రాలతో ఆలయ మర్యాదలు చేశారు. ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గిరి కష్ణ కార్యక్రమం ఏర్పాట్లు పర్యవేక్షణ చేశారు.

ప్రజాశక్తి-వింజమూరు: మండల కేంద్రమైన కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తిశ్రద్ధలతో మహిళలందరూ పౌర్ణమి పూజలను ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి రాత్రి వరకు అన్యసేవ క్షేత్రాలలో కార్తీకదీపం కార్యక్రమాలను నిర్వహించారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని ఆత్మకూరు చెరువు వద్ద నిర్వహించే దీపోత్సవ ఏర్పాట్లను ఆత్మకూరు సిఐ గంగాధర్, ఎస్ఐ జిలానీ, పట్టణ టీడీపీ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డిలు బుధవారం పరిశీలించారు. చెరువులో బుధవారం సాయంత్రం మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనుండడంతో వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చెరువు వద్ద లోతును పరిశీలించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. కార్యక్రమంలో టీడీపీ యువనేత పిడికిటి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ గంధళ్ల వేణు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు మండలం నాగులవరం గ్రామంలో వెలసిన శ్రీ గంగ పార్వతి సమేత నాగలింగేశ్వర స్వామి ఆలయం, విశ్వనాథరావుపేట గ్రామంలో వెలసి ఉన్న ట్రాఫిక్ రామ్ మందిరం, లోకో రామ్ మందిరం, రామస్వామిపాలెంలో వెలసి ఉన్న శ్రీ కోదండ రామస్వామి దేవాలయం, శ్రీ నాగ లింగేశ్వర స్వామి ఆలయం, మండలంలోని దేవాలయాల్లో కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



సుధీర్ కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు పంచాయతీ కప్పరాళతిప్ప గ్రామానికి చెందిన సీనియర్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోగులు రాజయ్య కుమారుడు గోగుల సుధీర్ గత మూడు మాసాలుగా కనిపించడంలేదు. దీంతో వైసిపి మండల కన్వీనర్ మద్ది బోయిన వీర రఘు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

నూతన వధువరూలకు ఆశీర్వాదం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

శ్రీ సాంబశివ ఛారిటబుల్ ట్రస్టు అధినేత కంచి పరమేశ్వరరెడ్డి తమ ట్రస్టు తరపున మరో బృహత్తర సేవా కార్యక్రమానికి శ్రీకారం చు ట్టారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 15వ వార్డులో బుధవారం వివాహం చేసు కుంటున్న గిరిజన నూతన దంపతులు దీక్ష, సాగర్ ల వివాహానికి హాజరైన ఆయన వధు వరూలకు పట్టు వస్త్రాలతో పాటు రూ.10వేల నగదును అందజేశారు.

కోటి సంతకాల సేకరణ

ప్రజాశక్తి-ఉదయగిరికూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ చేపడుతున్నట్లు వైసిపి నాయకులు, జిల్లా సాధన కమిటీ ప్రధాన కార్యదర్శి దస్తగిరి అహ్మద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధ వారం ఆయన మాట్లాడుతూ ఒక గొప్ప ఆశయంతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి తీసుకు వచ్చిన మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం ప్రయివేటు పరం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. కార్యక్రమంలో షేక్ పైజి షేక్ షారుక్, షేక్ రిశాల్ షేక్ ఆబిద్, షరీఫ్ షేక్ షంషీర్, కలాం ఇర్షాద్ జాఫర్ అహ్మద్, పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టు : : నెల్లూరు.

E.P.No. 1096/2019
O.S.No.60/2017

తోటరాజశేఖర్ .... డిక్రీ హోల్డర్ / వాది

Vs

పాపకన్ను దయాకర్ రెడ్డి .... జడ్జిమెంట్ డెటార్ / ప్రతివాది

వేలం ప్రకటన

పై నెంబరు E.P. లో డిక్రీ హోల్డర్ పై కేసులోని డిక్రీ బాకీని రాబట్టుకొనుటకు జడ్జిమెంట్ డెటార్ తాలూకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని బహిరంగ వేలం వేయుటకు గాను పై కోర్టు వారు నిర్ణయించినారు కావున తే **21-11-2025** దిన ఉదయం 10-30 గంటల నుండి సాయంత్రం 5-00 గంటల లోపల పై వారి కోర్టులో బహిరంగ వేలంపాట జరుపబడును. కావున పాటదారులు ఎవ్వరైన వేలం పాటలో పాల్గొనవచ్చును.

ఆస్తి షెడ్యూలు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రి॥డి॥, నెల్లూరు స॥రి॥ నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ లిమిట్స్: నెల్లూరు సిటీ, దర్గామిట్ట, ప్రశాంతి నగర్, క్లబ్ ప్లాట్స్, CAS No. 558/P మరియు 559/2 ప్లాట్ నెం. 21లో 66 2/3 అంకణములు మరియు ప్లాట్ నెం.22లో దక్షిణ పార్శం 33 1/3 అంకణములు : మొత్తం 100 అంకణముల స్థలంలో దక్షిణ పార్శం 50 అంకణములు లేక 400 చ॥గ॥ స్థలంకు హద్దులు: **తూర్పు**: రోడ్డు, **దక్షిణం**: పార్క్ స్థలం, **పడమర**: ప్లాట్ నెం.19 మరియు ప్లాట్ నెం.20, **ఉత్తరం**: ప్లాట్స్ 21 మరియు 22 లోని మిగిలిన స్థలంలో పాపకన్ను నిరంజన్ రెడ్డి గారి ఇల్లు మరియు స్థలము.

ఈ హద్దులలోని 50 అంకణములు లేక 400 చ॥గ॥ స్థలము అందుకు సంబంధించి యావత్తూ యీజ్‌మెంట్ హక్కుల తోటిన్నీ.

డిక్రీ హోల్డర్ విలువ	:	**రూ. 50,00,000/-**
మార్కెట్ విలువ	:	**రూ. 74,00,000/-**
అమీనా విలువ	:	**రూ. 1,00,00,000/-**

S. శ్రీనివాస మూర్తి, B.A., B.L.
డిక్రీ హోల్డర్ తరపు అడ్వొకేట్, నెల్లూరు.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT NELLORE
(Application for reference of a Dispute)
DISPUTE NO. 45 Of 2024

Between:
M/s. Kapil Chits (Kosta) Pvt.Ltd., **...Disputant.**

Vs

Mr. **Esarapu Ramesh** , And Others ...**Opponents**

Notice to Opponents 1 TO 5

1.Esarapu Ramesh, S/o:Tirupati, Aged about: 32 Years, Occ:Agriculture Cooli, R/o Alligunta Palem, Sarwaayapalem, Kavali, S.P.S.R Nellore (Dist). (Opponent-1)

2.Komara. Suresh,S/o:Seenaiah, Aged about:35 years,Occ:Police constable, Kaligiri, R/o Pullareddynagar, Kavali, S.P.S.R Nellore(Dist). (Opponent-2)

3.Boddu.Rasool, S/o:China Venkaiah, Aged about:39 years, Occ: Police constable, Kavali Rural Police Station, R/o.Siddana Konduru (v), Kaligiri (m), S.P.SR Nellore (Dist). (Opponent-3)

4.Edupalli Ramakrishna,S/o:Kotaiah, Aged about:38 years, Occ:Fire Constable, Kavali, R/o.Raghavendra colony, Musunuru, Kavali, S.P.S.R Nellore (Dist). (Opponent-4)

5.Essarapu.Venkataratnam,S/o Thirupathi, Aged about:47 years, Occ:Ricemill cooli, Kavali, R/o.Alligunta Palem, Sarwaayapalem, Kavali, S.P.S.R Nellore (Dist). (Opponent-5)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to all of you and posted the case to 13-11-2025 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Nellore,S.P.S.R Nellore District. On **13-11-2025** at **10-30** A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.

(By order of the Honourable Deputy Registrar)

Hearing Date:13-11-2025

K.Gurumurthy
Advocate
NELLORE

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT NELLORE
(Application for reference of a Dispute)
DISPUTE NO. 39 Of 2024

Between:
M/s. Kapil Chits (Kosta) Pvt.Ltd., **...Disputant.**

Vs

Mr. Pathipati Venkateswarlu , And Others **...Opponents**

Notice to Opponents 1 TO 3

1.Pathipati Venkateswarlu, S/o:Venkata Ramanaiah, Aged about 42 Years, Occ:Agriculture, R/o:Poleramma Veedhi, Mungamuru, Bogolu, S.P.S.R Nellore (Dist)-524142. (Opponent-1)

2.Burala Audisesha Reddy ,S/o:Venkata Krishna Reddy, Aged about:51 years,Occ:Goods Shed Hamal, Krisnapatnam port, South Central Raiway, R/o Mungamuru, Bogolu (m), S.P.S.R Nellore(Dist)-524142. (Opponent-2)

3.Vatturu Seenaiah ,S/o:Ramanaiah, Aged about:56 years, Occ:Sr Asst MAT, A.P.S.R.T.C, Nellore R/o.D.No-5-1-60c/2, Gattupallivari street, 4th Mile ,Stonehousepet,Old Town, Kavali, S.P.SR Nellore (Dist)-524201. (Opponent-3)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to all of you and posted the case to 13-11-2025 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Nellore,S.P.S.R Nellore District. On **13-11-2025** at **10-30** A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.

(By order of the Honourable Deputy Registrar)

Hearing Date:13-11-2025

K.Gurumurthy
Advocate
NELLORE

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT NELLORE
(Application for reference of a Dispute)
DISPUTE NO. 41 Of 2024

Between:
M/s. Kapil Chits (Kosta) Pvt.Ltd., **...Disputant.**

Vs

Mr. Kovuru Janardhana , And Others **...Opponents**

Notice to Opponents 1 TO 3

1.Kovuru Janardhana,S/o:Venkaiah, Aged about: 55 Years, Occ:S.G.T M.P.U.P School, Dagadarthi, R/o:Do No-11-31-110/11, Pullareddynagar, Kavali, S.P.S.R Nellore(Dist). (Opponent-1)

2.Piramilla Kondaiah,S/o:Pedakondaiah, Aged about:50 years,Occ:School Assistant, Ulavapalli, Dagadarthi (m), R/o D.No: 4-7-183, FCI Colony ,Chilakalamarripost, Mangupalle, S.P.S.R Nellore(Dist). (Opponent-2)

3.Pesal Venkata Lakshmi Kumari,W/o Mohan Rao,Aged about : 49 years, Occ:Lower pandit GR-II (Hindi), Ulavapalle, R/o.D.no:4-3-221, Flot no-133, Srivilla Apartment, S.P.S.R Nellore(Dist). (Opponent-3)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to all of you and posted the case to 13-11-2025 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Nellore,S.P.S.R Nellore District. On **13-11-2025** at **10-30** A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.

(By order of the Honourable Deputy Registrar)

Hearing Date:13-11-2025

K.Gurumurthy
Advocate
NELLORE

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT NELLORE
(Application for reference of a Dispute)
DISPUTE NO. 245 Of 2021

Between:
M/s. Kapil Chits (Kosta) Pvt.Ltd., **...Disputant.**

Vs

Mr. Darsigunta Mahendra , And Others **...Opponents**

Notice to Opponents 1 TO 5

1.Mr.Darsigunta Mahendra S/o.Venkateswarlu, Aged about 27 Years, Occ: Frutis Business R/o. D.no:11-33-665,Vengal Rao,Ngar,Kavali, SPSR.Nellore. Dist.Pin 524201. (Opponent-1)

2.Mr.Shaik Irshad S/o.Masthan, Aged about 32 Years, Occ:Police Constable Nellore Rural,R/o.D.no:10-39- 7c, Janathapeta,North 2line,Nearly Vsvodaya boys High School,Kavali,SPSR.Nellore. Dist. (Opponent-2)

3.Mrs.Thatha Manoja D/o.Venkateswarlu Aged about 32 Years, Occ: Women Police Constable Bitragunta, R/o. D no:8-30-79, Ramalayam Street, Vaikuntapuram, Kavali, S.P.S.R. Nellore. Dist.Pin-524004. (Opponent-3)

4.Mrs.Darsigunta Bhavani W/o,Kamaiah Aged About 33 Years Occ:Women Police Constable Bitragunta, R/0:D.no: 20/1300/118, AVR Colony,Kotamitta,S.P.S.R. Nellore. Dist. (Opponent-4)

5.Mrs.Darsigunta Seshamma W/o Venkteswarlu Aged About 59 Years Occ:P.s Mother,R/o:D.no:11-33 -665,Vengal Rao, Ngar, Kavali, SPSR.Nellore. Dist.Pin 524201. (Opponent-5)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to all of you and posted the case to 13-11-2025 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Nellore,S.P.S.R Nellore District. On **13-11-2025** at **10-30** A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.

(By order of the Honourable Deputy Registrar)

Hearing Date:13-11-2025

K.GURUMURTHY
Advocate
NELLORE

కోవూరులో దోమల బెడద..

కోవూరు: పట్టణంలోని పలు ప్రాంతాల్లో దోమల బెడద ఎక్కువగా ఉంది. అధికారులకు ఎన్నిమార్లు చెప్పినా ఫలితం శూన్యం. ఇకనైనా సంబంధిత అధికారులు దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి.

In the Court of the III Addl. District Judge : Nellore.

I.A.No. 161 / 2023
A.S.No. 85 / 2023

Shaik Rameeja - Petitioner / Appellant

Vs

1. Shaik Rasheed
and 5 others - Respondents / Respondents

Notice

To,
R3. Shaik Reshma,
D/o Late **Mahaboob Basha,**
resident of D.No.20/1432, Near Jyothi Beedi Company, Macleans Road, Kotamitta, Nellore City-524001.

పై నెంబరున అప్పిలెంట్/వాది పిటిషన్ షెడ్యూలు ఆస్తిని రెస్పాండెంట్స్ ఇతరులకు పరాధీనములు చేయకుండా టెంపరరీ ఇంజంక్షన్ కోరుతూ పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే12-11-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

గుంజి దయాకర్, బి.ఎ., బి.ఎల్.,
పిటిషనరు / అప్పిలెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **80747 63211**

In the Court of the III Addl. Junior Civil Judge : Nellore.

O.S.No. 201 / 2025

Canara Bank, Erstwhile **Syndicate Bank,** Brindavanam Branch, Nellore City, represented by its **Branch Manager** - Plaintiff

Vs

1. Pulikonda Venkata Masthanaiah @ P.V. Masthanaiah,
and another - Defendants

Notice

To,
D2. U. Srinivasulu Reddy,
S/o **Eswara Reddy,**
H.No.4/847, Usamansahebpet, Nellore, SPSR Nellore District.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే23-12-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

Sk. Yasdani, B.Com., L.L.B.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **94403 90245**

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT NELLORE
(Application for reference of a Dispute)
DISPUTE NO. 134 Of 2022

Between:
M/s. Kapil Chits (Kosta) Pvt.Ltd., **...Disputant.**

Vs

Mr. **Muppalla.Siva kumar** , And Others **...Opponents**

Notice to Opponents 1 TO 4

1)Mr.Muppalla.Siva kumar S/o.Malyadri, Aged about 26 Years, Occ: kapil Employee R/O. D.No: Kommi (vi), Kondapuram (md) Nellore (dist). (Opponent-1)

2)Mr. Bandlamudi. Venkateswarulu S/o. Tirupalu, Aged about 30 Years, Occ: Policeconstable, Kavali-2D. No: Kommi (vi), Kondapuram (md) Nellore (dist. (Opponent-2)

3)Mr. Chenthati. Kranthi Kumar S/o. Sudhakar, Aged about 30 Years, constable, Kavali-2 R/o.S/o.Ch. Sudhakar, Harijanawada, Alluru, SPSP Nellore (dist). (Opponent-3)

4) Mr. Thalakayala. Dasaradha Ramaiah S/o. Venkateswarulu, Aged about 34 Years, Occ: Police constable, Kavali-2 R/o. Guduru, Bogolu, SPSR nellore (Dt). (Opponent-4)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to all of you and posted the case to 13-11-2025 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Nellore,S.P.S.R Nellore District. On **13-11-2025** at **10-30** A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.

(By order of the Honourable Deputy Registrar)

Hearing Date:13-11-2025

K.Gurumurthy
Advocate
NELLORE

జోగి రమేష్ అరెస్టుపై ఖండన

ప్రజాశక్తి-అల్లూరు

మండలం పరిధిలోని మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి తన నివాసంలో మీడియా సమావేశం నిర్వహిం చారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మాజీ మంత్రి జోగి రమేష్ ను అక్రమంగా అరెస్ట్ చేయడం తగదన్నారు. అక్రమ అరెస్టులను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున తాము తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లా డుతూ ఎలాంటి ఆధారాలు లేనప్ప టికీ కూట మి ప్రభుత్వం కావాలనే ఉద్దేశపూర్వకంగా వైఎ స్సార్ కాంగ్రెస్ పార్టీ నాయ కులపై కక్ష సాధింపుతోఅరెస్టులు చేస్తున్నా రన్నారు. అధికారులు ప్రజాస్వా మ్యబద్ధంగా నడుచుకోవాలని ప్రభు త్వం ఐదు సంవత్సరాలకు ఒకసారి మా రుతూ ఉంటుం దన్నారు. అధికారులు మాత్రం 30 నుంచి 35 సం వత్సరాలు ప్రభు త్వంతో పని చేస్తారని రాజకీయ నాయకులు ఒత్తిడి వాళ్ళ వాళ్ళు చెప్పింది చేయ డం తగదన్నారు. యురియకోసం వన్ బి .అడగల్ కావాలని ఇబ్బంది పడ తున్నారన్నారు. కార్యక్రమంలో బాల కృష్ణం రాజు, పవన్ రెడ్డి , కత్తుల విజయ్ కుమార్, పాల్గొన్నారు.